మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
శనివారం , ఆగస్టు 15, 2026
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net
ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే... 5 PM




- గోల్కొండ కోటలో 80వ స్వాతంత్ర్య వేడుకలు
- గోల్కొండ కోటపై జాతీయ పతాకావిష్కరణ చేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం సరికొత్త రికార్డులు అధిగమించిందన్న ముఖ్యమంత్రి

### మా ప్రభుత్వ 32 నెలల కృషి
# ఇప్పుడిప్పుడే కనిపిస్తోంది

**హైదరాబాద్ :**ప్రాజెక్టులను ఆధునిక దేవాలయాలుగా మాజీ ప్రధాని నెహ్రూ పేర్కొన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నెహ్రూ ప్రారం భించిన ఎన్నో ప్రాజెక్టుల ఫలాలు అనుభవి స్తున్నామని తెలిపారు. గోల్కొండ కోటపై జాతీయ పతాకావిష్కరణ చేసిన సీఎం రేవంత్ రెడ్డి గోల్కొండ కోటలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రేవంత్ రెడ్డి జాతీయ పతాకావి ష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిం చారు.రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేశాం : తమ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని, దేశ తలసరి ఆదాయం కంటే రాష్ట్రంలో 92 శాతం అధికంగా ఉందని తెలిపారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని ఈ ప్రభుత్వం నిర్ణయించి ందని, రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు రైతులకు అందించామని, మొత్తంగా రైతు సంక్షేమం కోసం రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. ధాన్యం ఉత్పత్తిలో రాష్ట్రం సరికొత్త రికార్డులు అధిగమించిందని పేర్కొన్నారఉచిత విద్యుత్ ఇస్తున్నాం : రాష్ట్ర నీటి హక్కుల విషయంలో రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామని, త్వరలోనే పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందించనున్నామని తెలిపారు. వ్యవసాయంతో పాటు నివాసాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని అన్నారు. కళ్యాణలక్ష్మి కింద ఆడబిడ్డలకు రూ.4,790 కోట్లు అందజేశామని గుర్తు చేశారు. తెలంగాణ ఆడబిడ్డలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతున్నామని స్పష్టం చేశారు.ఃఃః.

# వికసిత్ భారత్ కోసం కలలు పెద్దగా కనండి



**న్యూఢిల్లీ : :** 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించేందుకు చిన్న కలలు ఇక సరిపోవని, ప్రతి ఒక్కరూ పెద్ద కలలు కనాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. 140 కోట్ల మంది భారతీయుల సంకల్పంతో దేశం వివిధ రంగాల్లో సరికొత్త శిఖరాలను అధిరోహిస్తోందని అన్నారు. ప్రజలు స్వయం సమృద్ధిపై దృష్టి సారించాలని, స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. భారత 80వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా దిల్లీలోని ఎర్రకోటపై మువ్వెన్నెల జెండాను ఎగురవేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆ తర్వాత దేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు."దేశం తన కలలు, ఆశయాల ప్రాతిపదికన ముందుకు సాగినప్పుడే గొప్పదిగా మారుతుంది. ప్రతి హృదయంలో 'వందేమాతరం' మార్మోగుతోందని, ప్రతి ఇంటా మువ్వన్నెల జెండా రెపరెపలాడు తోంది. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎర్రకోట ప్రాకారం నుంచి వందేమాతరం మార్మోగడం ఇదే తొలిసారి. 2047 నాటికి దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దు తాం. అత్యధిక జనాభా కలిగిన మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు, ప్రపంచం భారత్ వైపు చూసే దృక్పథం కచ్చితంగా మారిపోతుంది. పాత శతాబ్దపు చట్టాలపై ఆధారపడి 21వ శతాబ్దంలో భారతదేశం ఏమాత్రం ముందుకు సాగలేదు. మన ప్రస్తుత విజయాలను చూస్తే 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్ సంకల్పం నెరవేరకుండా ఉండలేదు. మనం ఇతర దేశాలపై ఆధారపడి ఉండలేమని, స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజలు వోకల్ ఫర్ లోకల్ స్ఫూర్తిని అందిపుచ్చుకుంటున్నారని, ప్రతి భారతీయుడు ఇప్పుడు స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తున్నాడు"

# జాతీయ జెండా స్వాతంత్ర్యానికి ప్రతీక
## ఆత్మగౌరవానికి ప్రతిబింబం

**అమరావతి, ఆగస్టు 15:**
జాతీయ జెండా స్వాతంత్ర్యానికి ప్రతీక.. ఆత్మగౌరవానికి ప్రతిబింబమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివర్ణించారు. జాతీయ జెండా మన ఐక్యతకు చిహ్నం.. భవిష్యత్‌కు మార్గదర్శక మని తెలిపారు. 80వ స్వాతంత్ర్య వేడుకల నేపథ్యంలో శనివారం రాజధాని అమరావతిలో ఆయన త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య తేలిగ్గా.. ఒక్క రోజులో.. ఒకరి పోరాటంతో రాలేదన్నారు. ఎన్నో దశాబ్దాల పోరాటం.. ఎన్నో తరాల ఉద్యమంతో వచ్చిందని పేర్కొన్నారు. ఎందరో మహనీయుల బలిదానం.. ఎందరో అమరుల ప్రాణత్యాగంతో వచ్చిందని గుర్తు చేశారు. తెలుగు నేల కూడా స్వాతంత్ర్య సమరంలో




తనదైన ముద్ర వేసుకుందని చెప్పారు.

# పాక్ కంటే గొప్పగా ఉన్నామని గొప్పలు కాదు.. నిజానికి మనం ఎవరితో పోల్చుకోవాలి

**హైదరాబాద్ :** కేంద్ర పాలకులకు దేశం గురించి పట్టింపు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పాకిస్థాన్ కంటే గొప్పగా ఉన్నామని మనల్ని మత్తులో పెడుతున్నారని చెప్పారు. నిజానికి మనం ఎవరితో పోల్చుకోవాలని ప్రశ్నించారు. మతం మత్తులో పడి మనం ఎక్కడికో కొట్టుకుపోతున్నామని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 80 ఏళ్ల కాలాన్ని చూసుకుంటే కొంత సంతోషం, కొంత బాధ కలుగుతుందని అన్నారు. ఇన్ని వైరుధ్యాల నడుమ కలిసి మెలసి ఉండటం మన గొప్పతనం అని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణత్యాగాలు చేశారని పేర్కొన్నారు. కానీ 80 ఏళ్ల తర్వాత కూడా జరగాల్సిన అభివృద్ధి జరగలేదని అభిప్రాయపడ్డారు. ఇప్పటికీ మన దేశంలో నీళ్లు, రోడ్లు, కరెంటు లేని ఊళ్లు ఉన్నాయని చెప్పారు. పిల్లలకు నాణ్యమైన చదువు దొరకని పరిస్థితి ఉందన్నారు. దేశం ముందుకు పోవాలనే పోరాట వీరులు త్యాగాలు చేశారని తెలిపారు.స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వీరులను పాలకులు అవమానిస్తున్నారని



కేటీఆర్ అన్నారు. కేంద్ర పాలకులు గాంధీజీని అవ మానించాలని చూస్తున్నారని తెలిపారు.స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన వీరులను పాలకులు గాంధీని చంపిన వారిని నెత్తిన పెట్టుకుంటున్నారని పేర్కొ న్నారు. నెహ్రూను కూడా ఈ రోజుకీ అవమాని స్తూనే ఉన్నారని అన్నారు. భారతదేశంలో సమృద్ధిగా నీళ్లు ఉన్నాయ ని కేటీఆర్ తెలిపారు. ఇంటింటికీ తాగు, ప్రతి ఎకరాకు సాగునీరు ఇచ్చేంత వనరు లు ఉన్నాయని పేర్కొన్నారు. దేశమం తటికీ సాగు, తాగు నీరు ఇవ్వాలం టే 40 వేల టీఎంసీలు చాలు అని అన్నారు. ఇంకో 30 వేల టీఎంసీల నీళ్లు మన దేశా నికి అదనంగా ఉన్నాయని చెప్పారు. 24 గంటలదేశానికి ఉందన్నారు. సాకులు తప్పించుకుంటున్నారని అన్నారు.

# రాజ్యాంగాన్ని గౌరవించాలి

**న్యూఢిల్లీ :** దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పునస్కరించుకొని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. ప్రజలు భారత రాజ్యాంగాన్ని గౌరవించాలని తెలిపారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను గుర్తుంచుకోవాలని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా అందరూ పని చేయాలని సూచించారు. అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ అందాలని ఆమె ఆకాంక్షించారు. అలాగే దేశ న్యాయ వ్యవస్థను, చట్టసభలను గౌరవించాలని ప్రజలకు సందేశమిచ్చారు. తాజాగా లోక్‌సభలో మొట్టమొదటిసారిగా ఆలపించిన వందేమాతరం గేయాన్ని పౌరులంతా గౌరవించాలని ఈ సందర్భంగా ద్రౌపది ముర్ము కోరారు. మరికొన్ని గంటల్లో మనం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వైభవంగా జరుగనున్నాయనీ, దేశ ప్రజలతో పాటు విదేశాల్లోని



భారతీయులు సైతం జెండా పండుగలో సగర్వంగా పాల్గొననున్నారని తెలిపారు. "మూడు రంగుల జెండా స్వాతంత్ర్యానికి ప్రతీక. ఈ పతాకాన్ని మనం ఎంతో గౌరవంతో ఎగురవేస్తాం. 1947, ఆగస్టు15వ తేదీన కబంద హస్తాల నుంచి మన నేలకు స్వేచ్ఛ లభించింది.


### చరిత్ర తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును
# నిర్మించగలరు

**హైదరాబాద్, ఆగస్టు 15:**
చరిత్రను తెలుసుకున్న వాళ్లే భవిష్యత్తును చక్కగా నిర్మించగలరని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత అన్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ... బ్రిటీష్ పాలనలో జరిగిన అఘయిత్యాలు, విభజించి పాలించిన విధానం అందరికీ తెలియాల్సి అవసరం ఉందన్నారు. రెండు ప్రపంచ యుద్ధాలకు భారతీయులను సైనికులుగా వాడుకొని ఎంతో మంది చావులకు కారణమయ్యారని మండిపడ్డారు. బ్రిటీష్ వాళ్లు వచ్చిన తర్వాతే కుల వ్యవస్థ మరింత పెరిగిందని వ్యాఖ్యానించారు. అడవుల్లో ఉండే ఆదివాసీలను రాజ్యం పరిధిలోకి తెచ్చి తీరని అన్యాయం చేశారన్నారు.బ్రిటీష్ పరిపాలన పోయినప్పటికీ వాళ్ల ఆలోచన విధానాన్నే ఇప్పటికీ అమలు



చేస్తున్నారని కవిత విమర్శించారు.

### 180 రోజులు
# ట్రాఫిక్ ఆంక్షలు




**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని మియాపూర్-ఆల్విన్ ఎక్స్ రోడ్డు మధ్య భారీ మౌలిక వసతుల నిర్మాణ పనుల నేపథ్యంలో వాహనదారులకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక సూచనలు జారీ చేశారు. ఆగస్టు 14 నుంచి 180 రోజుల పాటు ఈ మార్గంలో పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రాజెక్టు విభాగం ఆధ్వర్యంలో ఓల్డ్ ముంబై హైవేపై నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. మియాపూర్ ఎక్స్ రోడ్డు నుంచి ఆల్విన్ ఎక్స్ రోడ్డు వరకు ఫ్లైఓవర్ నిర్మిస్తున్నారు. అలాగే ఆల్విన్ ఎక్స్ రోడ్డు నుంచి హాఫీజ్‌పేట్ వరకు 3 లేన్ల ఏకదిశలో (ఒకవైపు) అండర్‌పాస్, బాచుపల్లి నుంచి మియాపూర్ ఎక్స్ రోడ్డు వరకు 3 లేన్ల మార్గం నిర్మాణంలో ఉంది.

# కష్టానికి ఫలితం అనన్య ప్రవళిక కు నగదు ప్రోత్సాహం

- అంతిరెడ్డిగారి నర్సింహారెడ్డి అందజేత
- ప్రతి సంవత్సరం ఆనవాయితీగా విద్యార్థులకు అందిస్తున్నాడు.

**చిలిపిచెడ్.ఆగస్టు 15 ప్రజావాణి**

చిలిపిచెడ్ మండలం, ఫైజాబాద్ గ్రామం2025-26 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు బహుమతుల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు.బహుమతులుమొదటి బహుమతి ?5,000 - విద్యార్థిని అనన్య.రెండవ బహుమతి ?2,500 - విద్యార్థిని ప్రవళికఈ బహుమతులను అంతిరెడ్డిగారి నరసింహారెడ్డి తండ్రి నారాయణరెడ్డి అందజేశారు. ప్రతి సంవత్సరం ఇదేవిధంగా విద్యార్థులకు అందజేస్తానని తెలియజేశారు.ఈ సందర్భంగా ఫైజాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



ఉపాధ్యాయ బృందం నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసింది. విద్యార్థులను ఇలా ప్రోత్సహించడం వల్ల మిగతా విద్యార్థులకు కూడా స్ఫూర్తి లభిస్తుందని ఉపాధ్యాయులు అన్నారు.ఫైజాబాద్



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించిప్రోత్సహించినందుకు అంతిరెడ్డిగారి నరసింహా రెడ్డికి ప్రత్యేక అభినందనలు తెలియజేషారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# పసర సెయింట్ మేరీస్ దేశభక్తి చరిత్ర సృష్టించింది








**ములుగు జిల్లా ప్రతినిధి శ్రీకాంత్(ప్రజావాణి)**

ఎనిమిది దశాబ్దాల స్వాతంత్ర్యం. కానీ ఆ రోజు పసర గడ్డపై కనిపించిన దృశ్యం మాత్రం యుగాల పాటు గుర్తుండిపోయేలా ఉంది.ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం పసర. సెయింట్ మేరీస్ పాఠశాల ఆవరణ ఉదయాన్నే త్రివర్ణ కాంతులతో వెలిగిపోయింది. చిన్నారుల చేతిలో చిన్న జెండాలు, పెద్దల గుండెల్లో పెద్ద దేశభక్తి.అదే సమయంలో రహదారిపై ఒక చరిత్ర కదులుతోంది. చేతుల్లో మోస్తున్నది కేవలం జెండా కాదు. అది మన త్యాగం, మన గర్వం, మన భారతమాత గౌరవం.భారత్ మాతా కీ జై" అంటూ మార్మోగిన ఒక్క నినాదం. వందల గొంతులతో కలిసి జాతీయ రహదారినే హోరెత్తించింది. రోడ్డుకు ఇరువైపులా నిలబడ్డ ప్రజలు కళ్ళు చెమర్చుకున్నారు. కొందరు సెల్యూట్ చేశారు. కొందరు పూలు చల్లారు.ఇది కేవలం ర్యాలీ కాదు. ఇది ఒక పాఠం. రాబోయే తరానికి దేశం అంటే ఏమిటో చెప్పిన జీవన పాఠం.పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్టీఫెన్ రెడ్డి జెండా ఆవిష్కరించిన క్షణం నుండే వాతావరణం మొత్తం దేశభక్తి రంగులో మునిగిపోయింది. విద్యార్థులు "సారే జహా సే అచ్చా" ఆలపిస్తూ అడుగులు వేస్తుంటే... ఆ అడుగుల్లో భవిష్యత్ భారతం కనిపించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పసర ఎస్సై తాజుద్దీన్ విద్యార్థుల క్రమశిక్షణ చూసి అబ్బురపడ్డారు. "ఇంత క్రమశిక్షణ, ఇంత దేశభక్తి... ఇదే మన భారత్ కు నిజమైన బలం" అంటూ ప్రశంసించారు. స్వాతంత్ర్యం ఉచితంగా రాలేదని, దాని విలువను ప్రతి విద్యార్థి గుర్తుంచుకోవాలని సూచించారు.తల్లి తన బిడ్డ చేతిలో జెండా పట్టించి ర్యాలీలో నడిచింది. తండ్రి భుజాలపై ఎక్కించుకుని జెండా చూపించాడు. ఇది ఒక పాఠశాల కార్యక్రమం కాదు... ఇది ఒక కుటుంబం, ఒక గ్రామం, ఒక జిల్లా కలిసి చేసిన జాతీయ యజ్ఞం.ర్యాలీ ముగిసినా జనం కదల్లేదు. చివరి వరకు నిలబడి దేశభక్తి నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు చూశారు. ఫోన్లలో వీడియోలు తీసి "పసర గర్వం" అంటూ సోషల్ మీడియాలో పెట్టారు.ఈ రోజు పసర సెయింట్ మేరీస్ చేసింది ఏమిటి? 152 మీటర్ల జెండా ఊరేగించడమా? కాదు సార్..ఒక గ్రామంలోని ప్రతి గుండెలోనూ "నేను భారతీయుడిని" అనే స్పందనను మేల్కొలిపింది.

# తెలంగాణలో సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

**హైదరాబాద్, ఆగస్టు 15:** సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం తమది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గోల్కొండ కోటపై సీఎం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ.. ఈ ప్రభుత్వ 32 నెలల కృషి ఇప్పుడిప్పుడే కనిపిస్తోందని.. తలసరి ఆదాయ ంలో టాప్‌లో ఉన్నామన్నారు. వ్యవసాయాన్ని పండగ చేయాలని నిర్ణయించామని తెలిపారు. రైతు బాగుంటేనే.. రాష్ట్రం బాగుంటుందన్న ముఖ్యమంత్రి.. రైతు సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టామన్నారు. రైతు భరోసా కింద రూ.36వేల కోట్లు పెట్టుబడి సాయం అందించామని చెప్పారు. అలాగే, రైతు సంక్షేమం కోసం రూ.లక్షా 70వేల కోట్లు, రూ.2లక్షల వరకు రైతు రుణమాఫీ చేశామని వివరించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తున్నామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ రికార్డులు సృష్టించిందని తెలిపారు.కృష్ణా-గోదావరి జలాల్లో రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. తెలంగాణకు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సాధించి తీరుతామన్నారు. పెండింగ్



ప్రాజెక్టులు పూర్తిచేసి రైతుల కళ్లల్లో ఆనందం చూస్తామన్నారు. త్వరలోనే పాలమూరు పూర్తి చేసి నీరందిస్తామని తెలిపారు. వ్యవసాయంతో పాటు ఇళ్లకు ఉచిత కరెంట్ ఇస్తున్నామని, కల్యాణలక్ష్మి కింద ఆడబిడ్డలకు రూ.4,790 కోట్లు అందజేశామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో ఉన్నామని చెప్పుకొచ్చారు. 15 లక్షలకు పైగా కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని,2 విడతల్లో 5.50లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్లు నిర్మించి అందించనున్నామని తెలియజేశారు.దేశంలోనే తొలిసారి తెలంగాణలో కులగణన జరిగిందని.. తెలం గాణ ఒత్తిడి వల్లే కేంద్రం జనగణనలో కుల గణన చేర్చిందని తెలిపారు. కొత్తగా 2.50లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేస్తున్నామన్నారు. సినీ కార్మికుల సంక్షేమం కోసం త్వరలో బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. విద్యా సూచీలో 21 నుంచి 14వ స్థానానికి తెలంగాణ చేరిందని రేవంత్ తెలిపారు. నియోజకర్గానికొక ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని చేపట్టామ న్నారు. స్కూళ్లలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం పెడుతున్నామని, 100కు పైగా తెలంగాణ పబ్లిక్ స్కూళ్లు నిర్మించే యోచనలో ఉన్నామని చెప్పారు. అక్రమాలు జరగకుండా ౧ధరాజని ప్రక్షాళన చేశామన్నారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీసేందుకు సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆ 7 రకాల సన్నాలకే బోనస్

**హైదరాబాద్, ఆగస్టు 15:** వరి సాగులో 7 నిర్దిష్టమైన సన్న రకాలకు ప్రాధాన్యతనిచ్చేలా ప్రభుత్వం ఒక కొత్త బోనస్ విధానాన్ని రూపొందించింది. ఈ నిర్దిష్ట రకాల ఎంపిక, సాగు పద్ధతులు, నమోదు, మార్కెటింగ్ ప్రక్రియలకు సంబంధించిన మార్గ దర్శకాలు ఖరారు చేసింది. రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన వెంటనే ఈ చర్యలు అమల్లోకి వస్తాయి. సన్న రకం బియ్యానికి ఉన్న అధిక మార్కెట్ డిమాండ్, కేంద్ర ప్రభుత్వం ఈ రకాలను సేక రించడానికి చూపే ఆసక్తిని దృష్టిలో ఉంచుకుని, వరి సాగు విధానాలను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబులతో ఒక ఉపసంఘం ఏర్పాటు చేశారు. ఈ కమిటీ క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించింది. 2025లో రాష్ట్రంలో మొత్తం వరి సాగు విస్తీర్ణం 69.89 లక్షల ఎకరాలుగా ఉండగా, అందులో సన్న రకాలు 43.51 లక్షల ఎకరాల్లో (62%), లావు రకాలు 26.38 లక్షల ఎకరాల్లో (38%) సాగు చేసినట్లు నిర్ధారణైంది. లంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశీలన : గత ఏడాది బోనస్ పథకం కోసం ఎంపిక చేసిన 33 సన్న రకాలు 31.93 లక్షల ఎకరాల్లో సాగయ్యాయి. ముఖ్యంగా వాటిలో కేవలం ఏడు రకాలు మాత్రమే 27.95 లక్షల ఎకరాల్లో (87.51%) సాగు చేసినట్లు అధ్యయనంలో తేలింది. ఈ నిర్దిష్ట రకాలకు అధిక మార్కెట్ డిమాండ్ ఉండటంతో పాటు కేంద్రం కూడా



వీటిని సేకరించింది.ఈ నేపథ్య ంలో తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బీపీటీ 5204, ఆర్?ఎన్? ఆర్ 15048, హెచ్ఎంటీ సోనా, జైశ్రీరామ్?, కేఎన్?ఎం 1638, డబ్ల్యూజీఎల్ 44, కేఎన్?ఎం 7715 అనే ఏడు నిర్దిష్ట సన్న రకాలను పరిశీలించి, అవి లాభదాయకమని నిర్ధారించింది. ఆ తర్వాత ఈ ప్రాధాన్యత కలిగిన సన్న రకాల సాగును ప్రోత్సహించేందుకు నిర్వహించాలి. అవసరమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలి.నాట్లు వేసిన ఒక నెలలోపు వ్యవసాయ విస్తరణ అధికారులు పంట బుకింగ్ పోర్టల్‌లో రైతు వారీగా వివరాలను నమోదు చేయాలి. విత్తనాలను కంపెనీల నుంచి కొనుగోలు చేశారా లేదా రైతులు తమ సొంత నిల్వలన ఉపయోగించారా అనే విషయాన్ని ఈ వివరాల్లో స్పష్టంగా పేర్కొనాలి.కొనుగోలు కార్యకలాపాలను సులభతరం చేయడానికి ఈ 7 నాణ్యమైన రకాలను సాగు చేస్తున్న రైతుల పంట బుకింగ్ డేటాను పౌర సరఫరాల సంస్థకు అంద జేయాలి.డేటా ఆధారంగా కొనుగోలు చేపట్టాలి.

# రిక్షా అడ్డా వద్ద చెత్తాచెదారం.. జాతీయ జెండా ఆవిష్కరణకు ఇబ్బందులు

**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 15 (జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

జోగిపేట పట్టణంలోని రిక్షా అడ్డా వద్ద చెత్తాచెదారం, భారీగా పెరిగిన చెట్ల కొమ్మలు పేరుకుపోవడంతో రిక్షా కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేసుకోవాల్సిన ప్రదేశంలో చెత్త, చెట్ల కొమ్మలు అడ్డుగా ఉండటంతో జెండా ఆవిష్కరణకు ఇబ్బందిగా మారిందని రిక్షా కార్మికుల సంఘం సభ్యులు తెలిపారు.రిక్షా కార్మికుల సంఘం అధ్యక్షులు కిచ్చనపల్లి గోపాల్, ఉపాధ్యక్షులు ఎండీ మహబూబ్, కె. వంశీ, జి. గంగరాజు మాట్లాడుతూ.. రిక్షా అడ్డా పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం, విరిగిపడిన చెట్లను వెంటనే తొలగించి ప్రదేశాన్ని శు భ్రం చేయాలని మున్సిపల్ అధికారులను కోరారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను గౌరవంగా ఆవిష్కరించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు.



# చిలిపిచెడ్ మండలంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



**చిలిపిచెడ్.ఆగస్టు 15 ప్రజావాణి** చిలిపిచెడ్ మండల కేంద్రంలో వేడుకలు తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో తహశీల్దార్ శివ ప్రసాద్ జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ గీతం తర్వాత పోలీసు శాఖ వందనం స్వీకరించారు. విద్యార్థులకు నోట్ బుక్ పెన్నులు పంపిణీ చేశారు. అధికారుల హాజరు మండల పరిషత్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని జెండాకు వందనం చేశారు.గ్రామాల్లో సంబరాలు మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జెండా ఆవిష్కరించారు. గ్రామ ప్రజలు కూడా పెద్ద ఎత్తున వచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. మండలం అంతా జాతీయ జెండాలతో, దేశభక్తి నినాదాలతో మార్మోగింది.



# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి -- BLR

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 15**

80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ శాసనసభ్యులు బిబత్తుల లక్ష్మారెడ్డి -- నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఉదయం మిర్యాల గూడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజా ప్రతినిధు లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయులను స్మరించుకుంటూ, వారు చూపిన మార్గంలో



ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అనంతరం మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాయ్స్ స్కూల్ లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే దీూ= పాల్గొన్నారు... అక్కడ జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.అదేవిధంగా దీూ= బ్రదర్స్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు పల్లి పట్టి (మిఠాయి) పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని విద్యార్థులు ఆనందోత్సాహాలతో జరుపుకునేలా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు...అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే దీూ= పాల్గొన్నారు...అదేవిధంగా పట్టణంలోని విశ్వకర్మ కార్పెంటర్స్ యూనియన్ మరియు నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా సంఘ సభ్యులు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దీూ= మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, ప్రజల సంక్షేమం మరియు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, కుల సంఘాల నాయకులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా



**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 15 (జోగిపేట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**

అందోల్-జోగిపేట మున్సిపల్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సోమిరెడ్డి కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు), మున్సిపల్ కమిషనర్ తిరుపతి, మాజీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు జీషాన్, అక్బర్, లక్ష్మణ్, కౌన్సిలర్లు పట్లోళ్ల శివశేఖర్, తోట్ల రామకృష్ణ ప్రదీప్ గౌడ్, కోరబోయిన నాగరాజు,జ్యోతి,సరస్వతి,శేఖర్ అరుణ్, శ్రీను సైలని, అనిల్,మాజీ కౌన్సిలర్లు సురేందర్ గౌడ్, సురోత్తం రెడ్డి, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు పిలుపునిచ్చారు.




Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com